ప్రత్యేక పూజలు



కేపీహెచ్‌బీ కాలనీలోని 9వ ఫేజ్‌లో భక్తులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



వివేకానందనగర్‌ డివిజన్‌లో పూజల్లో కార్పొరేటర్‌ మాధవరం రోజాదేవి రంగారావు తదితరులు



మాధవీనగర్‌కాలనీలో ఆల్విన్‌కాలనీ డివిజన్‌ కార్పొరేటర్‌ వెంకటేశ్‌గౌడ్‌ తదితరులు



కూకట్‌పల్లిలో కూకట్‌పల్లి కాంగ్రెస్‌ ఇన్‌చార్జి బండి రమేశ్‌, భక్తబృందం కమిటీ సభ్యులు



ఓల్డ్‌ బోయిన్‌పల్లిలో గణనాథుడిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్‌, నాయకులు



అంజయ్యనగర్‌లో లక్కీ డ్రా విజేతకు ద్విచక్ర వాహనం అందిస్తున్న దృశ్యం

కూకట్‌పల్లి ఐడీఎల్‌ చెరువు కట్టపైకి వస్తున్న గణనాథులు



మూసాపేట నుంచి ఐడీఎల్‌ రంగధాముని చెరువుకుతరలివస్తున్న గణనాథులు



భక్తులతో సందడిగా మారిన రంగధాముని చెరువు



గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

9 రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథులు శనివారం గంగమ్మ.. ఒడిలోకి చేరారు. డప్పు చప్పుళ్లు, డీజే హోరు, యువతీ యువకుల నృత్యాలు, చిన్నారుల కేరింతల మధ్య శోభాయాత్రగా వినాయకులను సమీప చెరువుల్లోకి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. అంతకుముందు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూలకు వేలం పాట నిర్వహించగా భక్తులు పోటీపడి దక్కించుకున్నారు.

–కూకట్‌పల్లి జోన్‌ బృందం

ముగిసిన నవరాత్రులు

- వైభవంగా నిమజ్జన శోభాయాత్ర
- లడ్డూల వేలానికి తీవ్ర పోటీ



నిమజ్జనం అవుతున్న భారీ వినాయకుడు



మూసాపేటలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకులు



మూసాపేటలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణపతి



మూసాపేటలోబయలుదేరిన భారీ గణపతి





మూసాపేటలో వినాయకుడి వద్ద భక్తుల కోలాహలం







లడ్డూ అ'ధర'హో..



ఎస్‌. కృష్ణ (రూ. 10. 20 లక్షలు)



రేవంత్‌కుమార్‌, వినయ్‌కుమార్‌ (రూ.4.50 లక్షలు)



మాజీ కార్పొరేటర్‌ శ్రావణ్‌కుమార్‌ (రూ.2.21 లక్షలు)



కూకట్‌పల్లి పాపిరెడ్డినగర్‌లో లడ్డూ దక్కించుకున్న అన్సర్‌ కుటుంబ సభ్యులు



రంభప్పగారి ఆంజనేయులు, అంజమ్మ కుమారుడు నవీన్‌రావు (రూ. 5.11లక్షలు)

భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం తదితరులు

కూకట్‌పల్లి: నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. రంగధాముని చెరువు వద్ద ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే దాదాపు 14 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందన్నారు. అధికారులు కూడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌, తాగునీరు, విద్యుత్‌, క్రేన్లకు సంబంధించిన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్‌ సతీశ్‌ అరోరా, మాజీ కార్పొరేటర్‌ పగుడాల బాబూరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని హన్షిని

రాయదుర్గం: అంతర్‌ పాఠశాలల రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ క్యాంపస్‌ స్కూల్‌ విద్యార్థిని సత్తా చాటారు. క్యాంపస్‌ స్కూల్‌లో 6వ తరగతి చదివే హన్షిని యోగాసనాలు వేస్తూ తన ప్రతిభ చాటడంతో అంతర్‌పాఠశాలల పోటీల్లో రెండవ స్థానం పొందారు. ఆమె రంగారెడ్డిజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. రకరకాల యోగా విన్యాసాలు చేస్తూ తనదైన శైలిలో యోగాసనాలు హన్షిని వేసింది. ఆమెను క్యాంపస్‌ స్కూల్‌ ప్రిన్సిపాల్‌ మురళి, యోగా కోచ్‌ సతీష్‌గౌడ్‌, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్‌లో మరింతగా రాణించాలని ఆమెకు మెడల్‌, సర్టిఫికెట్‌ను అందించారు.

'హామీల అమలులో కాంగ్రెస్‌ ప్రభుత్వం విఫలం'



సదస్సులో ఎమ్మార్పీఎస్‌, ఎంఎస్‌పీ నాయకులు

కుత్బుల్లాపూర్‌: హామీల అమలులో కాంగ్రెస్‌ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మార్పీఎస్‌ మేడ్చల్‌ జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్‌మాదిగ అన్నారు. షాపూర్‌నగర్‌ ఎంజే ఫంక్షన్‌ హాల్‌లో పింఛన్‌దారుల సన్నాహక సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు రూ. 6 వేలు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్‌ ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తున్నా ఇంకా అమలు చేయడం లేదన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని, పింఛన్‌దారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ గళం వినిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళామండలి అధ్యక్షుడు అశోక్‌మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి కేశపాద రామచందర్‌, జిల్లా కో.ఇన్‌చార్జి అరుణ్‌ కుమార్‌ మాదిగ, అధికార ప్రతినిధి శ్రీనివాస్‌మాదిగ, ఉపాధ్యక్షుడు యాదగిరి మాదిగ, రమేశ్‌ మాదిగ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సలోమి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు





మాదాపూర్‌: కళాకారులు కూచిపూడి నృత్యంతో అలరించారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మోహన మురళి మ్యూజిక్‌ అండ్‌ డాన్స్‌ అకాడమీ గురువు తిరునగరి లలిత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశ స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ, పరమ పురుషుడు, బ్రహ్మమొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడగమనా అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ శ్రీ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజిత తదితరులు ప్రదర్శించి మెప్పించారు. కళాకారులు ఉమా శంకర్‌, ప్రీతి ఆనందరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



బ్లూక్రాస్‌ ఆధ్వర్యంలో 'యాంటీ రేబిస్‌ ప్రోగాం'

కుత్బుల్లాపూర్‌: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన '100 రోజుల' కార్యక్రమంలో భాగంగా కొంపల్లి పురపాలక సంఘం బ్లూ క్రాస్‌ ఆఫ్‌ హైదరాబాద్‌ సహకారంతో శనివారం యాంటీ రేబిస్‌ ప్రోగ్రాం నిర్వహించారు. కొంపల్లి మున్సిపల్‌ కృష్ణారెడ్డి, బ్లూ క్రాస్‌ కొంపల్లి సెంటర్‌ డైరెక్టర్‌ ఆర్‌.ఎస్‌.కుమారి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంపల్లి నివాసుల పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్‌ వ్యాక్సిన్లు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రేబిస్‌ ఫ్రీ తెలంగాణగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని, తమ పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్‌ వ్యాక్సినేషన్‌ తప్పనిసరిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్‌ ఇన్‌స్పెక్టర్‌ జానీ, ఎన్విరాన్‌మెంట్‌ ఇంజినీర్‌ రాఘవాచారి, మున్సిపల్‌ సిబ్బంది, బ్లూక్రాస్‌ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం తరలిన గణనాథులు

గచ్చిబౌలి: ఐటీ కారిడార్‌ నుంచి శ్రీశైలానికి గణనాథులు తరలి వెళ్లారు. రాయదుర్గం, గచ్చిబౌలి, మాదాపూర్‌, చందానగర్‌, మియాపూర్‌ ప్రాంతాల నుంచి శ్రీశైలం, నాగార్జునసాగర్‌, హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. శనివారం మధ్యాహ్నం భక్తులు ఊరేగింపుగా గణనాథులతో వెళ్లి శ్రీశైలంలో 8 విగ్రహాలు, నాగార్జున సాగర్‌లో 6 విగ్రహాలు, ఏడుపాయలలో 4 విగ్రహాలు, హుస్సేన్‌సాగర్‌లో 29 విగ్రహాలు నిమజ్జనం చేశారు. ఆదివారం, గురువారం, శుక్రవారం స్థానికగంగా ఉన్న చెరువులలో ఎక్కువగా నిమజ్జనం చేశారు. రాయదుర్గంలోని మల్కం చెరువులోను 2600 విగ్రహాలు నిమజ్జనం చేయగా, శనివారం దాదాపు 500 విగ్రహాలను నిమజ్జనం చేశారు.

ఘనంగా బొడ్రాయి పూజలు

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ, వట్టినాగులపల్లిలో బొడ్రాయి వార్షిక పూజలను శనివారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయిని ప్రతిష్ఠించి రెండు సంవత్సరాలు కావటంతో శనివారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌ సి.హెచ్‌.అనంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యు డు జి. నగేష్‌యాదవ్‌ మాట్లాడుతూ... గ్రామా న్ని సుభిక్షంగా ఉంచటంతో బొడ్రాయి ప్రధానమైందని, గతంలో ఉన్నది భూమిలోకి కూరుకు పోవటంతో రెండు సంవత్సరాల క్రితం కొత్తది ప్రతిష్ఠించామన్నారు.

దీపావళి కానుకగా జీఎస్టీ సంస్కరణలు

హఫీజ్‌పేట్‌ బీజేపీ అధ్యక్షుడు జితేందర్‌



మదీనాగూడలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

చందానగర్‌: ప్రజలకు దీపావళి కానుగా ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ సంస్కరణలను అందించిందని హఫీజ్‌పేట్‌ డివిజన్‌ బీజేపీ అధ్యక్షుడు జితేందర్‌ పేర్కొన్నారు. హఫీజ్‌పేట్‌ డివిజన్‌ మదీనాగూడలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంస్కరణలతో ప్రజలకు నిత్యం అవసరమయ్యే వస్తువుల ధరలన్నీ తగ్గించడానికి యత్నించడం అన్ని వర్గాలను సంతోషంలో ముంచెత్తిందన్నారు. ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్‌యాదవ్‌, అజిత్‌సేనాపతి, రమణయ్య, సత్యనారాయణరాజు, ప్రసాద్‌ పాత్రో, రాజు, సురేష్‌, శ్రీనివాస్‌, నర్సింహయాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం ధ్వంసం!



డిపో వద్ద ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

జీడిమెట్ల: జీడిమెట్ల డిపో దగ్గర తెలంగాణ ఉద్యమ సమయంలో నాయకులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాగా శుక్రవారం రాత్రి జీడిమెట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి తెలంగాణ తల్లి విగ్రహం దిమ్మెను ఢీకొట్టింది. దీంతో విగ్రహం ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్‌ఎస్‌ నాయకులు పోలే శ్రీకాంత్‌, పుప్పాల భాస్కర్‌, గుబ్బల లక్ష్మీనారాయణ, మహ్మద్‌ ఇస్మాయిల్‌ ఈ విషయమై జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్‌ గడ్డం మల్లేశ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఇన్‌స్పెక్టర్‌, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ బస్సు యజమానితో మాట్లాడగా త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీనిచ్చారని వారు తెలిపారు.

బాక్స్‌ నాలా పనులకు శంకుస్థాపన



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ నర్సింహాయాదవ్‌

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: శ్రీ సాయి పద్మజా అవెన్యూ కాలనీలో రూ. 28 లక్షల వ్యయంతో చేపట్టిన బాక్స్‌ నాలా పనులకు కార్పొరేటర్‌ ముద్దం నర్సింహాయాదవ్‌ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్నాళ్లు వర్షం నీరు ప్రవహించే మార్గం లేక పలు అపార్టుమెంట్ల వాసులతో పాటు కాలనీ ప్రజలు నీట మునిగి ఇబ్బందులు పడుతున్న విషయం గ్రహించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో బాక్స్‌ నాలాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఈ నిఖిల్‌రెడ్డి, వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ శ్రీకాంత్‌, కాలనీవాసులు సుధీర్‌, సోమేశ్‌, మధుగౌడ్‌, శంకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, వెంకటరమణరెడ్డి, సుధాకర్‌, వివేక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌ ముదిరాజు, శ్రీనివాస్‌గుప్తా, తులసీదాస్‌, బద్దం బల్వంత్‌రెడ్డి, విక్రమ్‌, వంశీ కాలనీ మహిళలు పాల్గొన్నారు.